

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 67 | శుక్రవారం 19, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari








## సొంత ఊరికి రోడ్డు వేయలేనివారు

# మాట్లాడితే ఎలా?



- వైసీపీని బంగాళాఖాతంలో కలుపుతాం
- 15 ఏళ్లలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలు చూశారు,,
- ఘనంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ రెండేళ్ల విజయోత్సవ సభ
- భారీ సంఖ్యలో పాల్గొన్న ఎన్ డి ఏ కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- ఈ రెండేళ్లలో అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి వివరించిన ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్
- గాలేరు - నగరి కాల్వ పనులు మూడు దశల్లో ప్రారంభం
- మూడువేల కోట్ల రూపాయలు ను గాలేరు నగరి కాలువ పనులు
- వైసిపి మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగిన ముక్కా రూపానంద రెడ్డి

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) 15 ఏళ్లగా అధికారంలో ఉండి సొంత ఊరికి రోడ్డు వేసుకోలేనీ నాయకులు కూడా అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, వైసీపీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు నాయకులు సమక్షంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ రెండేళ్ల విజయోత్సవ సభ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ విజయోత్సవ సభకు భారీ స్థాయిలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సభను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి పార్టీ మరియు నామినేటెడ్ పదవులు పొందిన చైర్మన్లు, డైరెక్టర్లు, ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఈ రెండు సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగే గత వైసిపి రాక్షస పాలన ను అంతమొందించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన బృహత్తర కరమైన అద్భుత క్షణాలను విచ్చేసిన వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మొదటగా రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అరవ శ్రీధర్ ను గెలిపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలకు పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నానని, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు రుణాన్ని ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరగడానికి బీజం వేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని, భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపి కష్టాలు ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడి నేడు భారతదేశ ప్రజలకు వెన్నముక్కగా నిలిచిన మన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ రెండు సంవత్సరాలలో రైల్వే కోడూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అందులో ముఖ్యంగా సిసి రోడ్లు, కోడూరు చిట్వేలు రోడ్డు, ప్రభుత్వ భవనాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ముందుకు కొనసాగుతున్నామని, ముఖ్యంగా 18 వేల మంది పైచిలుకు లబ్ధిదారులకు సుమారు 20 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడం జరిగిందని అంతేకాకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో మన నియోజకవర్గ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పడం జరిగింది. గాలేరు – నగరి కాలువ పనులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా మూడు దశల వారీగా పనులు టెండర్ పద్ధతి ద్వారా జరుగుతాయని కడప నుండి కోడూరు కోడూరు నుండి చిట్వేల్ వరకు ఈ పనులు కొనసాగుతాయని ఇది మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన పెద్ద వరంగా మనం భావించాలని ఆయన అన్నారు.

**వైసీపీ మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు ,,**

గత కొద్ది రోజుల కిందట రైల్వే కోడూరు నియోజకవర్గ మాజీ వైసీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పైన, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలపై ముక్కా రూపానంద రెడ్డి స్పందిస్తూ శ్రీనివాసులు మీరు గత 15 సంవత్సరాల రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేని దుస్థితిలో మీరు ఉన్నారు. అంతేకాకుండా అభివృద్ధి చేశాము మీరు ఏం చేశారు అని అంటున్నావ్. మేమేం చేసాం నీకు తెలియదా ఈరోజు రైల్వేకోడూరు నుంచి చిట్వేల్ కు వెళ్లాలి అంటే 25 నిమిషాల్లో వెళ్ళిపోతున్నారు. ఇన్ని సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నువ్వు ఆ రోడ్డు వేసుకోలేకపోయాం. ఆ రోడ్డు వేసింది ఎవరు, మాకూటమి ప్రభుత్వం అనే తెలియదా, మా ఎమ్మెల్యేను లక్కీగా గెలిచావు అంటున్నావ్ ఎన్ని సంవత్సరాలు లక్కీగా గెలిచింది నువ్వు, నిన్ను చీకొట్టి నువ్వు చేసిన దుర్మార్గపు పనులకు సహించలేక ప్రజలంతా ఏకమై నీపై కోపాన్ని ద్వేషాన్ని ఓట్ల రూపంలో గుద్ది అరవ శ్రీధర్ ను గెలిపించారు. ఈరోజు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను నువ్వు 15 సంవత్సరాలు చేయలేకపోయావు. ఇన్చార్జి నిద్రపోతున్నాడా అంటూ నువ్వు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు. గుర్తుపెట్టుకో ఇన్చార్జ్ నిద్రపోడు నిద్రపోతూ నటిస్తున్న నీలాంటి వారిని నిద్రలేపి రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధిని చూపిస్తాడు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేక నీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావ్. ఇక మీదట ఇలాంటి మాటలు మాట్లాడితే సహించేది లేదు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఏ రోజు కూడా ఇతర పార్టీ వ్యక్తుల గురించి నేను ఏ ఒక్క మాట కూడా మాట్లాడలేదు నా యొక్క మంచితనాన్ని అలుసుగా తీసుకొని ఇటువంటి నిరాదార వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ముక్కా రూపానంద రెడ్డి హెచ్చరించారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి పైన మేము సిద్ధం మీరు సిద్ధమా అంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు. రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, డి సి ఎం ఎస్ చైర్మన్ జయప్రకాశ్ , ఏఎంసి చైర్మన్ పగడాల వరలక్ష్మి , ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్,అనిత దీప్తి గ మరియు, డైరెక్టర్ రమేష్ బాబు , బిజెపి చంగల్ రాజు , శ్రీధర్ రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీ విద్యా వికాస్

## - 468 మార్కులతో కె.త్రివిక్రమ్ రాష్ట్రస్థాయి ర్యాంక్ కైవసం
## - కళాశాల ప్రిన్సిపాల్,కరెస్పాండెంట్ శివశంకర్ అభినందనలు



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ - 2026 ఫలితాల్లో మదనపల్లి పట్టణంలోని శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను కె.త్రివిక్రమ్ 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్ కైవసం చేసుకున్నాడు.అదేవిధంగా ఏ.సిరివల్లి 466 మార్కులు,డి.శిరీష 463,ఎస్.బాలాజీ 463, టి.సాగర్ 460,ఇ.కీర్తి 459 మార్కులు సాధించి సత్తా చాటారు.జూనియర్ బైపిసి విభాగంలో 455 మార్కులకుగాను ఎస్.నజ్మా 451,ఇ.మౌనిక 450,ఎన్.సుఫిన 444,జుహా 442,దీక్షిత 440,ఎన్.సల్మా 438,ఎన్.షాఫిన్ తాజ్ 435,ఎన్.మరియం 433 మార్కులు సాధించారు.జూనియర్ సిఈసి విభాగంలో 500 మార్కులకుగాను ఎస్.రెడ్డి ప్యారి 492,ఎస్.రోషిణి 489,కె.స్పందన 489,ఎస్.సుఫియా ఫాతిమా ఖానం 483,ఎస్.హిమబిందు 470,సి.మికిలనాథ్ 464,ఎస్.రాకేష్ కుమార్ 458,హెచ్.తేజ శ్రీ 457 మార్కులు సాధించగా,జూనియర్ ఎన్ఈసి విభాగంలో 500 మార్కులగాను ఎల్లంపల్లి నైశ్వి 491 మార్కులు సాధించింది.జూనియర్ ఎంపిసి,బైపిసి గ్రూపులలో 450కిపైగా మార్కులు 67 మంది విద్యార్థులు సాధించగా,400పైగా 80 మంది విద్యార్థులు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ ఇర్రి శివశంకర్,డైరెక్టర్ సి.రెడ్డెప్ప నాయుడులు మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం సప్లమెంటరీ ఫలితాల్లో అద్భుత విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు.ముఖ్యంగా కే.త్రివిక్రమ్ 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు కైవసం చేసుకోవడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు.కళాశాలను ఏర్పాటు చేసిన రెండవ సంవత్సరంలోనే ఇంతటి గొప్ప ఫలితాలు సాధించడం సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు,కృషి చేసిన అధ్యాపక బృందానికి,సహకరించిన తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడమే మా ప్రత్యేకత అన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి ముమ్ముందు మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# రెండేళ్ల అభివృద్ధి - సంక్షేమం విజయోత్సవ సభ ఘన విజయం








సిద్ధవటం( ప్రజా సీమ) :కడపలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ" ఘన,విజయవంతమైంది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు (దశ ) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమం, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచాయని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిబద్ధత, యువనేత నారా లోకేష్ కార్యదీక్షతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందని కొనియాడారు.గత విజయాలతో సంతృప్తి చెందకుండా, రాబోయే మూడు సంవత్సరాలు మరింత కష్టపడి పనిచేసి ప్రజలకు ప్రభుత్వ విజయాలను చేరవేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ రెడ్డి, కమ్మపాలెం వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

# సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెంపునకు ఉద్యోగులకు శిక్షణ ప్రణాళిక

## -ఉద్యోగుల సామర్థ్యాల పెంపే లక్ష్యం -- ఎంపీడీవో జయశ్రీ





పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయంలోమండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు పిడిఓ లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ అవసరాల విశ్లేషణ కార్యక్రమంమండల అభివృద్ధి అధికారి కుమారి జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాలను మరింత పెంపొందించి, భవిష్యత్తులో అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సమర్థవంతంగా ప్రణాళిక చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, కాలానుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. శిక్షణ అవసరాల విశ్లేషణ ద్వారా ఉద్యోగుల పనితీరులో ఉన్న బలాలు, మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి, లక్ష్యబద్ధమైన శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు.ప్రభుత్వ సేవల అందజేతలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పరిపాలనా సామర్థ్యాలు, ప్రజా సేవా దృక్పథం మరింత మెరుగుపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె వివరించారు. అలాగే ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణలు అందించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.శిక్షణ అవసరాల విశ్లేషణ (ఒటీఎ) ద్వారా ఉద్యోగుల సామర్థ్యాలు పెరగడంతో పాటు, పంచాయతీ స్థాయిలో ఈ-గవర్నెన్స్ సేవల అమలు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో మరింత సమర్థత పెరుగుతుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా భవిష్యత్తులో ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# డ్రైనేజీ కాలువపై కట్టడాలు కడితే నోటీసులు జారీచేస్తాం

## -ఎంపీడీవో ఫణి రాజకుమారి





సిద్ధవటం( ప్రజా సీమ) :మండల కేంద్రమైన ఎంపీపీ సభా భవనంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రత లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు ఈ సందర్భంగా ఆమె తమ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఆకుల వీధి లో అపరిశుభ్రతంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి పారిశుద్ధ కార్మికుల చేత తొలగించామని గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రజలపై ఉందని బ్రాహ్మణ వీధిలో మురుగునీరు వెళ్లే కాలువపై కొంతమంది గృహ నివాసులు బండల కట్టడాలు కట్టారని డ్రైనేజీ నీరు వెళ్లకుండా చేశారని అలాంటి వారిని గుర్తించి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల ప్రజలు గ్రామాలు శుభ్రంగా పెట్టుకోవాలని ప్రతిరోజు గ్రామానికి వచ్చే హరిత రాయబారులకు చెత్త అందించి గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో గుర్రంకొండలో రక్తదాన శిబిరం

## - రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన ఎస్.ఐ రవీంద్ర బాబు



మదనపల్లె (ప్రజా సీమ) : ప్రపంచ రక్తదాతల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో గుర్రంకొండలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎస్.ఐ రవీంద్రబాబు పాల్గొనడమే కాక స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.ఎస్సైతోపాటు,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పోలీస్ సిబ్బంది కూడా రక్తదానం చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ రవీంద్రబాబును దుశ్శలువా,పూలమొక్కతో హెల్పింగ్ మైండ్స్ బృందం ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా ఎస్.ఐ రవీంద్రబాబు మాట్లాడుతూ రక్తదానం చేస్తే మనం ఆరోగ్యంగా ఉండడంతోపాటు మరొకరి ప్రాణాలు కాపాడిన వాళ్లమవుతామని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని,హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని ఆయన కొనియాడారు.అనంతరం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ 14 ఏళ్ల నుండి నిర్విరామంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ సేవా సంస్థ రక్తదానం ముఖ్య ఉద్దేశంతో రక్త అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచ రక్తదాతల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గుర్రంకొండలో రక్తదాన శిబిరాని గుర్రంకొండ ఇంచార్జులు మోఖద్దర్,ఆబిద్ లు ఎంతో కృషి చేశారని,రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఇదేస్ఫూర్తితో హెల్పింగ్ మైండ్స్ మరింత సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ గుర్రంకొండ ఇంచార్జీలు మోఖద్దర్,ఆబిద్,సంస్థ సభ్యులు బాష,ముషారఫ్,తకి,నవాజ్,మహమూద్, బాబాజాన్, లాలా,నదీం,సోహైల్,కిరణ్,గణేష్,సమీర్,సుమియా,వాలంటరీ బ్లడ్ బ్యాంక్ బాలచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 28న మదనపల్లెకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాక

## - జిల్లా అధికారుల అనుమతి కోరిన నిస్సార్ అహ్మద్,శ్రీనాథ్ రెడ్డి



మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల 28 వతేదీ మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ రెడ్డి,అనూష రెడ్డి దంపతుల కుమారుడి వివాహ రిసెప్షనుకి హజరు కావడానికి మదనపల్లె పర్యటనకు రానున్నారు.ఈ సందర్భంగా అనుమతులు కోరుతూ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలను మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా హెలి ప్యాడ్,భద్రతపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు.మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డితో కలిసి నిస్సార్ అహమ్మద్ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలను కలిశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లె పర్యటనకు సంబంధించి అనుమతులు కోరడం జరిగిందని తెలిపారు.ఈ పర్యటనపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం,మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు,రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు త్వరలోనే మదనపల్లెకు విచ్చేసి హెలిప్యాడ్,రూట్ మ్యాప్,ఏర్పాట్లు పరిశీలిస్తారని తెలిపారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ రెడ్డి,వలసపల్లి నాగరాజు రెడ్డి,తట్టి శ్రీనివాసులురెడ్డి,రామకృష్ణా రెడ్డి,ఈశ్వర్ నాయక్,ఎన్.ఇర్ఫాన్ ఖాన్, బయ్యారెడ్డి,మల్లికార్జున రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,గ్రానైట్ మహేష్,నరసింహులు నాయుడు,సత్య నారాయణ,నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహించాలని బీఎల్వోకు సూచించిన: సయ్యద్ ముస్తాక్



పుల్లంపేట ప్రజాసీమన్యూస్:తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్లు 196, 197లలో శుక్రవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు ఫారాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ సయ్యద్ ముస్తాక్, బూత్ కన్వీనర్ సయ్యద్ రిజ్వాన్ బీఎల్వోతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ ముస్తాక్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# శ్రీ అనంతర చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం

## - ఆనంద నిలయానికి వాటర్ ప్యూరిఫైయర్ వితరణ
## - కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ స్వాతి చక్రపాణి







మదనపల్లె (ప్రజా సీమ) : హైదరాబాద్ నగరంలో నివాసముండే వాడకట్టు రాణి పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆనంద నిలయానికి వేడినీరు మరియు చల్లని నీరు అందించే ఎలక్ట్రిక్ వాటర్ ప్యూరిఫైయర్ ను వృద్ధుల సౌకర్యార్థం అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద నిలయంలోని వృద్ధులందరూ సంతోషాన్ని వ్యక్తపరిచి రాణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద నిలయ వ్యవస్థాపకరాలు డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ అనంత చారిటబుల్ ట్రస్ట్ సహకారం మరువలేనిదని,ఆనంద నిలయంలో నివసించే ప్రతి అవ్వ తాతకి అన్ని వసతులు అందజేయాలనే సంకల్పంతో కాకర్ల సురేష్ వారి సంస్థ తరపున గతంలో కూడా ఆశ్రమానికి కావలసిన వస్తువులను అందజేశారని,రాబోవు రోజులలో కూడా ఆనంద నిలయం పూర్తి బాధ్యతను తను తీసుకుంటున్నారని ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి చక్రపాణి తెలియజేశారు. పూర్తి సహాయాన్ని అందజేస్తున్న కాకర్ల సురేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద నిలయంలోని వృద్ధులు,ప్రాజెక్ట్ డైరెక్టర్ వినీత,కుక్ గులాబ్ జాన్,కో-ఆర్డినేటర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ఘనంగా చిన్నారి నవ్య అద్వైత జన్మదిన వేడుకలు


## - చిన్నారులకు నోటుపుస్తకాలు,చాకోలెట్స్ పంపిణీ






మదనపల్లె (ప్రజా సీమ) : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థకు మదనపల్లె జనరల్ హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర శేఖర్,రామస్వామి హృదయాలయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హేమప్రియల కుమార్తె నవ్య అద్వైత రెండవ పుట్టినరోజు సందర్భంగా విచ్చేయగా వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. వీరు ప్రత్యేక పాఠశాలలోని తరగతులను సందర్శించి దివ్యాంగులను ప్రేమతో పలకరించి వారి విద్య బోధనలను తెలుసుకుని, ఒకేషనల్ నందు దివ్యాంగులచే తయారు చేయబడిన వైరు బ్యాగులు,గ్రీటింగ్ కార్డ్స్,టైలరింగ్,తోరణాలు చూసి పిల్లలను అభినందించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమతో పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం సేవాసదన్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్,డాక్టర్ హేమప్రియ,హాస్పిటల్ సిబ్బంది పులిచెర్ల నిక్కీ,స్టాఫ్ నర్స్ సురేఖ,మార్కెటింగ్ మేనేజర్ రమేష్ తదితరులను వేదిక మీదకు ఆహ్వానించి దివ్యాంగులచే పుష్పగుచ్చాలు అందజేశారు. ఇందులో భాగంగా వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి వెలుగు కార్యక్రమాలు వివరించి,వెలుగు సంస్థ యొక్క ఏవిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మా నుంచి అవసరమైన వైద్యసేవలు అందజేస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్ హేమప్రియ మాట్లాడుతూ మన మదనపల్లిలో దివ్యాంగులకు,వృద్దులకు ఇంత మంచి సేవలను అందజేస్తున్న వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి గొప్పతనాన్ని కొనియాడారు. ఇక మీదట మా ఇంట జరిగే ఎటువంటి శుభకార్యాలైన వెలుగు సంస్థలో జరుపుకుంటామని తెలియజేశారు. తరువాత దివ్యాంగులకు నోట్ బుక్స్ మరియు చాక్లెట్లు అందజేశారు. దివ్యాంగులు,వృద్దులు మరియు సిబ్బంది నవ్య అద్వైతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చివరగా వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి మరియు సిబ్బంది కలిసి డాక్టర్ చంద్ర శేఖర్,డాక్టర్ హేమప్రియను శాలువాతో సత్కరించి,మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనా కుమారి,సోషల్ వర్కర్ యం. గీత,సిబ్బంది, చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# ఆర్ జి ఎస్ ఏ యాక్షన్ ప్లాన్‌పై కలకడ మండలంలో శిక్షణ కార్యక్రమం




కలకడ,(ప్రజా సీమ)రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారీ, సవరణ విధానాలపై కలకడ మండల స్థాయిలో పంచాయతీ అభివృద్ధిఅధికారులు , డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని యాక్షన్ ప్లాన్‌ను రూపొందించే విధానం, ఇప్పటికే సిద్ధం చేసిన ప్రణాళికల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టే విధానంపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడంలో యాక్షన్ ప్లాన్ కీలకమని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టీఓటీలుగా మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) భాను ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు రవీంద్ర నాయక్, సుబ్రహ్మణ్యం పాల్గొని యాక్షన్ ప్లాన్ తయారీ, సవరణలకు సంబంధించిన పలు అంశాలపై వివరించారు. కలకడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన పీడీవోలు, డిజిటల్ అసిస్టెంట్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని 2026-27 సంవత్సరానికి సంబంధించిన గ్రామాభి వృద్ధి ప్రణాళికల రూపకల్పనపై అవగాహన పొందారు.

# కూటమి పాలనలో సర్వతోముఖాభివృద్ధి దిశగా ఏపీ

## - రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,టిడిపి ప్రముఖులు వెల్లడి
## - మదనపల్లెలో రెండేళ్ల నమ్మకం - సుపరిపాలన సభ దిగ్విజయం







మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రెండేళ్ల నమ్మకం - సుపరిపాలన - అభివృద్ధి సంక్షేమంపై అన్నమయ్య జిల్లా మదనపల్లె జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణంలో జిల్లాస్థాయి వేడుకలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక ఆర్. ఆర్ గార్డెన్స్ నందు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఆర్ అండ్ బి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,రాష్ట్ర రవాణా క్రీడ యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,శాసనసభ్యులు షాజహాన్ బాషా,కిషోర్ కుమార్ రెడ్డి,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,మాజీ శాసనసభ్యులు,పార్లమెంట్,నియోజకవర్గ కూటమి పార్టీ ఇంచార్జిలు,కార్యకర్తలు,జిల్లా అధికారులు,ప్రజలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు చేరువైన పరిపాలన,వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు తెలియజేసేలా ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు మౌలిక వసతుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమం,ప్రజా పరిపాలనలో కొత్త దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా రైతులు,ప్రజలు,కూటమి నాయకులు,కార్యకర్తలు,మీడియా ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రెండేళ్ల పాలనలో ప్రజలు ఆశించిన పరిపాలన అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. జిల్లాలో అమలవుతున్న జలధార కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు,చెరువుల అను సంధానం,నీటి సంరక్షణలో విశేష ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే స్థాయికి తీసుకెళ్లిన జిల్లా యంత్రాంగం,ఎంపీడీవోలు,ఎంపీఓలు,రెవెన్యూ,ఇరిగేషన్ శాఖ అధికారులను అభినందించారు. 2019 తరువాత రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులను అధిగమించి ప్రజలు,కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మద్దతు ఇచ్చారని,ఆ విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలతోపాటు రాష్ట్ర అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. అటు సంక్షేమం - ఇటు అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పన,పరిశ్రమల ప్రోత్సాహం,పెట్టుబడుల ఆకర్షణ ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చిందన్నారు. రాష్ట్ర రాజధాని అభివృద్ధి,సాగునీటి ప్రాజెక్టులు,మౌలిక సదుపాయాల విస్తరణ,పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్తోందని తెలిపారు. ప్రతి నిర్ణయం ప్రజల కోసమే తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని,రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా మద్దతుతో మరింత బలమైన విజయాన్ని నమోదు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి,స్థానిక సంస్థల బలోపేతానికి ప్రజలు ప్రభుత్వానికి అనుకూలంగా నిలవాలని కోరుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సమిష్టిగా ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రజలు కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవాలను ఉత్సాహంగా జరుపుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాన్ని విడిచి వెళ్లిన పెట్టుబడిదారులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని,రాష్ట్రంలో పెట్టుబడుల వాతావరణం మరింత బలపడిందన్నారు. అమరావతి అభివృద్ధి,పెట్టుబడుల ఆకర్షణ,మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాల్లో రాష్ట్రం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర నాయకత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. రెండేళ్ల కాలంలో ప్రభుత్వం రైతులు,విద్యార్థులు,మహిళలు,కార్మికులు, పేద కుటుంబాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. పెన్షన్ల పెంపు,మహిళల సాధికారత,విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో అధికార యంత్రాంగం కూడా కీలక భాగస్వామిగా నిలిచిందని,గత రెండేళ్లుగా సహకరించిన అధికారులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న సుపరిపాలనతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రం ఆర్థిక,పరిపాలనా పరంగా అనేక సవాళు ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత అభివృద్ధి,సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రజా సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్పన,పరిపాలనా సామర్థ్య పెంపు వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పెన్షన్ పంపిణీ,మహిళా సంక్షేమం,విద్యా ప్రోత్సాహక కార్య క్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో గత రెండేళ్ళలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు,మంత్రులు,ప్రజాప్రతినిధులుగా తాము నిలబడగలిగామంటే దానికి ప్రధాన కారణం పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలేనన్నారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు,ఒత్తిళ్లు,కేసులు ఎదురైనా కార్యకర్తలు వెనుక డుగు వేయకుండా పార్టీని బలపరిచారని పేర్కొన్నారు. వారి త్యాగం,కష్టమే ఈరోజు కూటమి విజయానికి కారణమని చెప్పారు. అధికారం లేని సమయంలో కూడా పార్టీ కోసం పోరాడిన కార్యకర్తలకు సరైన గుర్తింపు రావాలని,పార్టీ పదవులు,నామినేటెడ్ పోస్టుల్లో వారికి న్యాయం జరగాలని కోరారు. జోన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన నాయకత్వం ద్వారా పుంగనూరు,తంబళ్లపల్లి,పీలేరు ప్రాంతాల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు,పుంగనూరు తెదేపా ఇన్చార్జ్ చల్లా బాబు,తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి. శంకర్ యాదవ్,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పర్వీన్ తాజ్,బిజెపి జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,జనసేన శ్రీరామ రామాంజనేయులు,టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్,చల్లపల్లి నరసింహారెడ్డి,సీడ్ మల్లికార్జున నాయుడు,రామిశెట్టి ఆంజనేయులు,మోడెం సిద్ధప్ప,బొమ్మిశెట్టి పురుషోత్తం,ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి,రామిశెట్టి కృష్ణ (కమలామణి),నవీన్ చౌదరి,ఇడగొట్టి రెడ్డి శేఖర్ (డ్యాన్స్ రెడ్డి),నాగూర్ వలి,రేగడి ప్రసాద్ కుమార్,బీదం గురునాథ్ యాదవ్,బాలు స్వామి,జెసిబి వేణు మండిపల్లి మధుసూదన్ రెడ్డి,రాటకొండ భారతి,భావన,రాధమ్మ,విజయమ్మ,బైగారి భారతి నాయుడు,పులి మహాలక్ష్మి,జంగం కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్,సుబ్రహ్మణ్యం రెడ్డి,జి. వి. నాయుడు,రామిశెట్టి రెడ్డి కేశవ,బండి పవన్ కుమార్,రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి. సుదర్శన్ రెడ్డి,ఎస్టీ సెల్ నటరాజ నాయక్,జిల్లాస్థాయి అధికారులు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాల్లో కానరాని సిబ్బంది..

## - ప్రజలకు తప్పని ఇబ్బందులు..




పీలేరు (ప్రజా సీమ)అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుల ధ్రువీకరణ, ఆదాయ, నివాస, జనన, మరణ ధ్రువపత్రాలు తదితర సేవల కోసం గ్రామ సచివాలయాలకు వచ్చే విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.ఆరు సంవత్సరాల క్రితం వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు గ్రామ స్థాయిలోనే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను నియమించి పెన్షన్ల పంపిణీ, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, సంక్షేమ పథకాల అమలు వంటి సేవలను ఇంటింటికీ చేరవేసే బాధ్యతలను అప్పగించారు.అదే విధంగా గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వ్యవసాయ సహాయకుడు, ఏఎన్ఎం, జూనియర్ లైన్‌మన్, డిజిటల్ అసిస్టెంట్, మహిళా పోలీస్, గ్రామ సర్వేయర్, వెటర్నరీ మరియు ఫిషరీస్ సహాయకులు తదితర సిబ్బందిని నియమించి, ప్రజలకు ఒకే వేదికపై పలు శాఖల సేవలు అందించే విధంగా వ్యవస్థను రూపొందించారు.అయితే ప్రస్తుతం అనేక గ్రామ సచివాలయాల్లో మూడు లేదా నాలుగు శాఖలకు చెందిన సిబ్బంది మాత్రమే అందుబాటులో ఉంటుండగా, మిగిలిన సిబ్బంది ఎక్కడ ఉంటున్నారు, ఎప్పుడు విధులకు హాజరవుతున్నారు అనే విషయాలు ప్రజలకు తెలియడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ స్థాయిలో 11 రకాల శాఖల సిబ్బంది పనిచేస్తున్నారనే విషయం కూడా చాలామందికి తెలియని పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.మారుమూల ప్రాంతాలైన కె.వి.పల్లె, గుర్రంకొండ మండలాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, చాలా సందర్భాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మండల కేంద్రాల్లోని కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. గ్రామ సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలు మండల అభివృద్ధి అధికారులపై ఉన్నప్పటికీ, వారు కూడా తమ కార్యాలయ పరిపాలనా పనులకే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పీలేరు నియోజకవర్గంలో సుమారు 80 శాతం గ్రామ సచివాలయాలకు శాశ్వత భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను తొలగించిన అనంతరం, సచివాలయ సిబ్బందిని ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించడం వల్ల సాధారణ ప్రజలకు అందాల్సిన సేవలపై ప్రభావం పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.గ్రామ సచివాలయాల్లో నియమితులైన అన్ని శాఖల సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పీలేరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిబంధన నుండి మినహాయింపునివ్వాలి

## - ఆపస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన






మదనపల్లె (ప్రజా సీమ) :2010 టెట్ నోటిఫికేషన్ జారీకి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే నిబంధన నుండి మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా అధ్యక్షుడు ఎం.నరసింహులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.పార్లమెంటులో చట్ట సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సొరకాయల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పరశురాం,రాష్ట్ర కార్యదర్శి మధుమతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు నాయక్,జిల్లా సహాధ్యక్షులు నాగేంద్రబాబు,పచ్చర్ల సుధాకర్,జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి,వెంకటరమణ,హేమలత, రాజా,రేపన ఆంజనేయులు నాగేంద్ర ప్రసాద్,నారాయణ నాయక్,నాగ రాజా తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అదేవిధంగా ఈ వినతి ప్రధానమంత్రి,ముఖ్య మంత్రి,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులకు పంపించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఉపాధ్యాయులకు పనిచేస్తున్న వారికి ఈ నిబంధన ఇబ్బంది కలిగిస్తుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన రామిరెడ్డి ధ్వజారెడ్డి





రైల్వే కోడూరు ( ప్రజా సీమ ) రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లి హరిజనవాడ గ్రామం నందు నిర్వహించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా, గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. గ్రామానికి విచ్చేసిన రామిరెడ్డి ధ్వజారెడ్డిని గ్రామస్తులు గ్రామ పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపి, సుబ్రహ్మణ్యం రాజు,మల్లు కృష్ణ రెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, ప్రసాద్,కుంచం హరి, నాగరాజు , మహేష్, నితీష్, హరి, లక్ష్మీపతి , ఉప్పరపల్లి గిరి, వైసీపీ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ఘనంగా చిన్నారి నవ్య అద్వైత జన్మదిన వేడుకలు

## - చిన్నారులకు నోటుపుస్తకాలు,చాకోలెట్స్ పంపిణీ







మదనపల్లె (ప్రజా సీమ) : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థకు మదనపల్లె జనరల్ హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర శేఖర్,రామస్వామి హృదయాలయ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హేమప్రియల కుమార్తె నవ్య అద్వైత రెండవ పుట్టినరోజు సందర్భంగా విచ్చేయగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు.వీరు ప్రత్యేక పాఠశాలలోని తరగతులను సందర్శించి దివ్యాంగులను ప్రేమతో పలకరించి వారి విద్య బోధనలను తెలుసుకుని,ఒకేషనల్ నందు దివ్యాంగులచే తయారు చేయబడిన వైరు బ్యాగులు,గ్రీటింగ్ కార్డ్స్,టైలరింగ్,తోరణాలు చూసి పిల్లలను అభినందించారు.వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమతో పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం సేవాసదన్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చంద్ర శేఖర్,డాక్టర్ హేమప్రియ,హాస్పిటల్ సిబ్బంది పులిచెర్ల నిక్కీ,స్టాఫ్ నర్స్ సురేఖ,మార్కెటింగ్ మేనేజర్ రమేష్ తదితరులను వేదిక మీదకు ఆహ్వానించి దివ్యాంగులచే పుష్పగుచ్చాలు అందజేశారు.ఇందులో భాగంగా వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి వెలుగు కార్యక్రమాలు వివరించి,వెలుగు సంస్థ యొక్క ఏవిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మా నుంచి అవసరమైన వైద్యసేవలు అందజేస్తామని తెలిపారు.అనంతరం డాక్టర్ హేమప్రియ మాట్లాడుతూ మన మదనపల్లిలో దివ్యాంగులకు,వృద్ధులకు ఇంత మంచి సేవలను అందజేస్తున్న వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి గొప్పతనాన్ని కొనియాడారు.ఇక మీదట మా ఇంట జరిగే ఎటువంటి శుభకార్యాలైన వెలుగు సంస్థలో జరుపుకుంటామని తెలియజేశారు.తరువాత దివ్యాంగులకు నోట్ బుక్స్ మరియు చాక్లెట్లు అందజేశారు.దివ్యాంగులు,వృద్ధులు మరియు సిబ్బంది నవ్య అద్వైతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చివరగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి మరియు సిబ్బంది కలిసి డాక్టర్ చంద్ర శేఖర్,డాక్టర్ హేమప్రియను శాలువాతో సత్కరించి,మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత,సిబ్బంది,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# సీఐ వెంకటేశ్వర్లుకు ఘనగా సన్మానం చేసిన డివిఎంసి మెంబర్ పాలకొండ శ్రీనివాసులు



పీలేరు (ప్రజాసీమ):పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. వెంకటేశ్వర్లు ని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బీసీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ఎద్దుల మహేష్ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ, బహుజన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు అట్రాసిటీ ఘటనల నివారణకు కృషి చేయాలని సీఐ వెంకటేశ్వర్లును కోరారు.దీనికి స్పందించిన సీఐ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పీలేరు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే బహుజన వర్గాల ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు పాలకుంట శ్రీనివాసులు వెల్లడించారు.

# యు ఎఫ్ ఎస్ సర్వేపై ప్రత్యేక గ్రామ సభలు

## -ఎంపీడీవో భానుప్రసాద్..

## -వ్యక్తిగత వివరాల సవరణకు ప్రజలకు అవకాశం

కలకడ(ప్రజా సీమ)ప్రభుత్వ ఆదేశాల మేరకు కలకడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రేపు ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ సచివాలయాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాను ప్రసాద్ తెలిపారు.ఈ గ్రామ సభల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్) కు సంబంధించి ప్రజల వ్యక్తిగత వివరాలను పరిశీలించే అవకాశం కల్పించనున్నారు.కుటుంబ వివరాలు, కులం, విద్యార్హతలు (చదువు) తదితర సమాచారంలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువస్తే సవరణలు చేయడానికి అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.గ్రామ సభల అనంతరం సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఖఖీూ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.అందువల్ల గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గ్రామ సభలకు హాజరై తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని కలకడ ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.



# సేంద్రియ వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట: జూన్ 18 (ప్రజా సీమ): జగ్గయ్యపేట మండలం, గరికపాడు వద్ద గల డా. కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సేంద్రీయ పద్ధతుల ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూమి సహజ సారాన్ని కాపాడుకోవడంతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పొందవచ్చని వివరించారు. రైతులు సంప్రదాయ వ్యవసాయ విధానాలతో పాటు ఆధునిక సేంద్రీయ సాంకేతికతలను అవలంబించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పశువుల ఎరువు, జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతుల ఆదాయం కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ వివిధ పథకాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల అభ్యున్నతికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు అందిస్తున్న సూచనలు, సలహాలను పాటించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోసాని గురునాథం, తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు మల్లికార్జున్, మన్నె శ్రీనివాసరావు, వక్కంతు సుధాకర్,కీసర రాంబాబు, కోవెలమూడి వెంకటేశ్వరరావు, పగడాల శ్రీనివాసరావు, బొమ్మ దేవర శ్రీనివాసరావు, అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కల్లూరి శ్రీవాణి, వశ్రమ్ , మన్నె మాధవి మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా కొనుగోలు చేసిన పుష్‌కార్టులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట: జూన్ 18 (ప్రజా సీమ) : స్థానిక ఎం ఎల్ ఏ ఇటీవల పట్టణంలోని పలు వార్డులను సందర్శించిన సమయంలో ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ముఖ్యంగా ఇంటింటికీ చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత, వ్యర్థాల తరలింపు వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారని చెప్పారు. ప్రజల సూచనలు, అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ పారిశుద్ధ్య విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నూతన పుష్‌కార్టులను అందుబాటులోకి తీసుకువచ్చామని, పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలు సమకూర్చడంతో పాటు వ్యర్థాల సేకరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజల సహకారం కూడా అవసరమని ఎమ్మెల్యే కోరారు. మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సేవలను మెరుగుపరచడానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నూతన పుష్‌కార్టులు అందుబాటులోకి వచ్చాయని, ఈ నెల 20వ తేదీ నాటికి 10 ఈ–ఆటోలు కూడా మున్సిపాలిటీకి చేరుకోనున్నాయని చెప్పారు. వీటి ద్వారా డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణను మరింత వేగవంతంగా మరియు సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ పి . వి . వి . డి . ప్రసాద్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి


**- ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు కావాలి**

**- బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలి- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, (ప్రజా సీమ)జూన్ 18 : ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం సిరివెళ్ల మండలంలోని గోవిందపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్‌హా జి. రాజకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్వర్ణగ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ పరిధిలో పనిచేస్తున్న బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరు, వారి సంఖ్య, రోజువారీగా స్వీకరిస్తున్న దరఖాస్తులు, వాటిపరిష్కారస్థితి,ఇప్పటివరకు నమోదైన చేర్పులు,తొలగింపులు,మార్పులవివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో సమావేశమై ప్రత్యేక సవరణ కార్యక్రమంపై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. ప్రతి అర్హుడైన ఓటరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా కార్యక్రమాన్ని సమగ్రంగాఅమలు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధృవీకరణ అనంతరం ఎన్యుమరేషన్ ఫారాలను స్వయంగా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేసి పూర్తి చేయాలని సూచించారు.

# మచిలీపట్నంలో ఘనంగా 2 ఏళ్ల నమ్మకం వేడుకలు

**- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మచిలీపట్నం వేడుకలకు భారీగా కూటమి శ్రేణులు**





(ప్రజా సీమ) మచిలీపట్నం, జూన్ 18: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 'రాష్ట్రంలో 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. జిల్లా స్థాయి వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గ కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాము నాయకత్వంలో గుడివాడ నుంచి కూటమి శ్రేణులు కార్ల ర్యాలీగా తరలి వెళ్లారు. సుమ ఫంక్షన్ హాల్ వద్ద ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరావులకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు విరంకి గురుమూర్తి, జిల్లా నాయకత్వం ఘన స్వాగతం పలికారు. వేడుకల్లో ఏర్పాటుచేసిన జానపద ప్రదర్శనలను ఎమ్మెల్యే రాము ఆసక్తిగా తిలకించారు. సహచర ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో సరదాగా ముచ్చటించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా, కలెక్టర్ డీకే బాలాజీ విశిష్ట అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. సభలో వేడుకల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని, ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దార్శనిక నాయకుడు, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోందన్నారు. ఆయన అనుభవం, దూరదృష్టి వల్లనే కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రమంతా రోడ్లు, తాగునీరు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటులో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి" అని కొనియాడారు. ప్రజా నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేదల సంక్షేమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఆయన కృషితోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ యువతకు ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ కల్పించడంలో అద్భుత కృషి చేస్తున్నారన్నారు. వారి ముగ్గురి సమన్వయంతోనే సంక్షేమం, అభివృద్ధి రెండూ సమానంగా సాగుతున్నాయి" అని పేర్కొన్నారు. మన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను ఎమ్మెల్యే వివరించారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, దీపం–2 గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ, యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ కల్పన, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లు, రోడ్ల నిర్మాణం లాంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. మంత్రులు సుభాష్, రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కృష్ణా జిల్లా అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో సంక్షేమం–అభివృద్ధి సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కృష్ణా జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిద్దడమే లక్ష్యమన్నారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పరిశ్రమల రంగంలో కృష్ణా జిల్లా విశేష పురోగతి సాధించిందని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, శాంతిభద్రతల పరిరక్షణలో కృష్ణా జిల్లా ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కృష్ణా జిల్లాను పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, సుపరిపాలన దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని ఉద్ఘాటించారు. అనంతరం జిల్లా పరిధిలోని 29,275 డ్వాక్రా సంఘాలకు రూ.2975 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మంత్రులు, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, బోడే ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జాయింట్ కలెక్టర్ నవీన్ అను కార్పొరేషన్ల ఛైర్మన్లు, కూటమి నాయకులు అతిథులుగా పాల్గొనగా... గుడివాడ నియోజకవర్గం నుండి జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ–గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు చాట్రాగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, బీజేపీ నాయకులు, ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టీడీపీ అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, పోలవరపు వెంకట్రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పవతి, గోకవరపు సునీల్, నియోజకవర్గ టీడీపీ నాయకులు కొడాలి రామరాజు, శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ ఛైర్మన్ ఈడే మోహన్, కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలకు గుడివాడ అమర్నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్యే బోడె ప్రసాద్



(ప్రజా సీమ)పోరంకి, జూన్ 18: రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గుడివాడ అమర్నాథ్ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, హోంమంత్రి వంగలపూడి అనిత ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళగా తన పోరాట పటిమ, ప్రజాసేవ, నిబద్ధతతో ఆ పదవిని అలంకరిస్తున్నారని పేర్కొన్నారు. ఆమెపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ "మేకప్ మంత్రి" వంటి అవమానకర వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక మహిళను మాత్రమే కాకుండా మొత్తం ఎస్సీ సమాజాన్ని, మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో మహిళల భద్రత, ప్రజల హక్కులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, అలాంటి పార్టీకి చెందిన నాయకులు నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రజల తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా పరిపాలన అందిస్తోందని తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారని, ఆ ఆదరణను చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు. ఎస్సీ మహిళ ఒకరు కీలక పదవిలో ఉండటాన్ని సహించలేక కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత ఖండనీయమని పేర్కొన్న బోడె ప్రసాద్, వెంటనే రాష్ట్ర ప్రజలకు, ఎస్సీ సామాజిక వర్గానికి, హోంమంత్రి వంగలపూడి అనితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే చేసిన అసభ్య, అవమానకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకర్ రావు, కోయ ఆనందప్రసాద్, సాంగేపు రంగారావు, వెలగపూడి శంకరబాబు, పులి కామేశ్వరరావు, సొంటి శివరాం ప్రసాద్, కుర్ర నరేంద్ర, తుమ్మల రామ్ కుమార్, జంపని వెంకటేశ్వరరావు, అన్నే ధనయ్య, కొండా ప్రవీణ్, దేవినేని రాజా, తుమ్మలపల్లి హరికృష్ణ, మారుపూడి ధన కోటేశ్వరరావు, ముసునూరు శ్రీనివాస్, ముసునూరు శ్రీధర్, మంచినేని పరమేష్, పీతా గోపీచంద్, కలపాల శ్రీధర్, షేక్ బుజ్జి, యార్లగడ్డ సుచిత్ర, మేడసాని రత్నకుమారి, కొడాలి శ్రీకాంత్, వెనిగండ్ల కుటుంబరావు, వేమూరు శ్రీనివాసరావు, పందిపాటి సుధాకర్, మత్తే మహేష్, కాటూరి శరత్, పి. మెతూషెల తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# నమ్మకం" కార్యక్రమ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్.**



బాపట్ల, (ప్రజా సీమ) జూన్ 18: ఈ నెల 19వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తూర్పు సత్రం వద్ద నిర్వహించనున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన -- "నమ్మకం" సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమ ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్., పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్ల పై తూర్పు సత్రం వద్ద వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి,ఎమ్మెల్సీ లు,యం పి,శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. "ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలితాలను తెలియజేసే ముఖ్యమైన కార్యక్రమం ఇది. ప్రజల్లో ప్రభుత్వంపై మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా కార్యక్రమ నిర్వహణ ఉండాలి" అని అన్నారు. "కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలి. వేదిక నిర్మాణం, బ్యారికేడింగ్, కూర్చులు ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, పార్కింగ్ తదితర అంశాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు" చూడాలని, ప్రాంగణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముందు, తర్వాత శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. "విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పోలీసు శాఖ అధికారులు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డి యం ఒ హెచ్ ఓ ను ఆదేశించారు. "ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలపై మరింత నమ్మకం కలిగించేలా కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా నిర్వహిద్దాం" అని కలెక్టర్ అన్నారు.వివిధ శాఖల చేసే 10 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కి సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీఓ లు హరికుమార్,నరసింహులు,బి.శ్రీదేవి, డి యం ఒ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ,సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మి,ఆర్ టి సి ఆర్ యం.విమల,సి పి ఓ. ఏ.ఎస్.రాజు,పశు సంవర్ధక శాఖ,జెడి వేణు గోపాల్,మున్సిపల్ కమిషనర్ యం.హాసిని, తహశీల్దార్ షేక్ సలీమా,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి నాణ్యతతో పాటు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ వ్యాపార విజయానికి కీలకం

**-కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ - సొంత జీవిత అనుభవాలను పంచుకుంటూ మహిళా పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి నింపిన కలెక్టర్.**

**-పల్లెటూరి నేపథ్యం నుండి ఐఏఎస్ స్థాయికి ఎదిగిన ప్రయాణాన్ని వివరించిన వైనం.**

**- మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్యాకేజింగ్‌పై ప్రత్యేక శిక్షణ**




మచిలీపట్నం, జూన్ 18 : వ్యాపార రంగంలో స్థిరపడాలనుకునే మహిళా పారిశ్రామికవేత్తలు తాము తయారుచేసే ఉత్పత్తుల నాణ్యతతో పాటు, వాటి బాహ్య అలంకరణ (ప్యాకేజింగ్) పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ మహిళలకు పిలుపునిచ్చారు. ర్యాంపు ప్రాజెక్టు కింద జిల్లాలో మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు మచిలీపట్నం సుల్తానగరం సుమా కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన ఆహార, ఆహారేతర ఉత్పత్తుల ఆధునిక పచ్చని ప్యాకేజింగ్ బ్రాండింగ్ పై ప్రభుత్వం చేపట్టిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను, అనుభవాలను పంచుకుంటూ మహిళల్లో సరికొత్త ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపారు. తాను కూడా ఒక చిన్న పల్లెటూరు నేపథ్యం నుండి వచ్చినవాడినేనని. గ్రామీణ వాతావరణం నుండి బెంగళూరు లాంటి పెద్ద నగరంలో కళాశాలలో, ఆ తర్వాత ప్రతిష్టాత్మక బిజినెస్ పాఠశాలలో మెట్రో సిటీల పిల్లల మధ్య తీవ్రమైన న్యూనతభావానికి లోనయ్యానన్నారు. . ఒకరోజు స్టేజ్ ప్రెజెంటేషన్ ఇచ్చేందుకు నేను ముందుకు వచ్చినప్పుడు నా సాధారణ దుస్తులు, పల్లెటూరితనం చూసి అందరూ ఎగతాళిగా నవ్వారన్నారు. . కానీ, తాను మాట్లాడటం పూర్తి చేశాక హాలంతా చప్పట్లతో మారుమోగిపోయింది. తనను తక్కువగా అంచనా వేసిన వారే ఆ తర్వాత తన దగ్గరకు వచ్చి క్షమాపణలు చెప్పారన్నారు. ఈ అనుభవాల ద్వారా తానేం నేర్చుకున్నారో వివరిస్తూ సమాజంలో మనిషి వేసుకునే దుస్తులు ఎంత ముఖ్యమో, మార్కెట్‌లో ఒక ఉత్పత్తికి 'ప్యాకేజింగ్' అంత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. లోపల ఉన్న సరుకు ఎంత బాగున్నా, బయట ప్యాకేజింగ్ ఆకర్షణీయంగా లేకపోతే దానికి సరైన విలువ దక్కదని ఆయన అన్నారు. ప్రముఖ కంపెనీలైన 'లేస్' వంటి ఉత్పత్తులను ఉదాహరణగా చూపుతూ, కేవలం ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ వల్లే వంద రూపాయల సరుకును కూడా రూ.3 వందలకు విక్రయించగలుగుతున్నారని శాస్త్రీయంగా వివరించారు. కొన్నిసార్లు లోపల ఉండే సరుకు కంటే బయట చేసే ప్యాకేజింగ్ డిజైన్ల కోసమే కంపెనీలు ఎక్కువ శ్రద్ధ పెడతాయని పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు స్వయంశక్తితో వ్యాపారాలు ప్రారంభించేలా ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. చాలామంది మహిళల వద్ద అద్భుతమైన ఉత్పత్తులు ఉన్నప్పటికీ, సరైన ప్యాకేజింగ్, బ్రాండింగ్ లేకపోవడం వల్లే మార్కెట్లో వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాన్ని అధిగమించడానికి ప్రభుత్వం తరఫున మహిళా పారిశ్రామికవేత్తలకు ఉత్పత్తుల ప్రదర్శన, ఆధునిక ప్యాకేజింగ్ టెక్నిక్స్ మార్కెటింగ్, ట్రేడింగ్ మెళకువలు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తామని కలెక్టర్ వివరించారు.

# యోగ ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవుతుంది-ఆరోగ్యంగా ఉండగలుగుతాం

**- కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజల సహకారం అవసరం**

**- కర్నూలు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**- మానసిక , శారీరక ఆరోగ్యం యోగా ద్వారా సిద్ధిస్తుంది**

**- పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత**





కర్నూలు, జూన్ 18 : ఒత్తిడిని తగ్గించుకొని మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా చాలా ఉపయోగకారిగా పనిచేస్తుందని కావున అందరూ ప్రతి రోజు యోగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ధిమాటిక్ యోగ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం కర్నూలు ఎస్ ఏ పి క్యాంపు ఆవరణలో ధిమాటిక్ యోగాలో భాగంగా పారిశుద్ధ కార్మికుల యోగా కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పారిశుద్ధ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఒత్తిడిని తగ్గించుకొని మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి , ఆరోగ్యంగా ఉండడానికి యోగా చాలా ఉపయోగకారిగా పనిచేస్తుందని కావున అందరూ ప్రతి రోజు యోగా చేయాలని అన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను ప్రతి ఒక్కరు చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలు చేయిస్తున్నారని తెలిపారు.యోగ వలన రక్తపోటు , మధుమేహ వ్యాధి రావని ఉంటే కంట్రోల్ లోనే ఉంటాయని తెలిపారు. చిన్నపిల్లలు చేసిన అడ్వాన్స్ యోగ చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఈ పిల్లలను ఈ విధంగా చేయడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు వారికి యోగ నేర్పించిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా యోగా చేస్తూ ఉంటే ఈ పిల్లలు భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలకు గురి కారని కలెక్టర్ తెలియజేశారు. ఇప్పుడున్న పరిస్థితుల వలన ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతూ ఉన్నారని , దీనివలన అనేక రుగ్మతలకు గురికావలసి వస్తున్నదని అందులో భాగంగా ఫర్టిలిటీ రేటు తగ్గిపోయిందని దీనిని సరి చేసుకోవటానికి ఫర్టిలిటీ సెంటర్స్ పెరిగాయని మన ముందు తరాల వారికి ఫర్టిలిటీ సెంటర్ల విషయం అసలు తెలియవు అని వారికి అవసరం రాలేదు అన్నారు. యోగా ద్వారా ఒత్తిడి ని దూరం చేసుకుని మనసు ప్రశాంతంగా ఉంచుకోవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వం టూరిజం ప్రదేశాలలో మరియు ప్రముఖ ఆలయాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇచ్చినందున కర్నూలు ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , కొండారెడ్డి బురుజులలో యోగా కార్యక్రమాలు జరిపామని , ఆలయాలలో కూడా జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ విధంగా చేయడం వలన అందరికీ యోగ యొక్క ప్రాముఖ్యత తెలిసి యోగ చేయడానికి ముందుకు వస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రోజు ఇక్కడ కు పెద్ద ఎత్తున యోగాలో పాల్గొనడానికి వచ్చిన పారిశుద్ధ కార్మికులందరికీ మరియు కర్నూలు నగరాన్ని శుభ్రం చేస్తున్న మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. మీరు చేస్తున్న పని అందరికీ అవసరమైన చాలా మంచి పని అని కొనియాడారు. ప్రమాదకర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు పారిశుద్ధ కార్మికులు చేస్తూ ఉంటారు.మీకు వ్యాధులు సోకకుండా మీకు అందజేసే గ్లౌజులు , బట్టలు వేసుకుని మీ విధులు నిర్వర్తించాలని , మీరందరూ యోగా చేస్తూ మీ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు. ప్రజలు కూడా భాద్యత గా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి సహకరించి చెత్తను ఎక్కడ అంటే అక్కడ పడవ వేయకుండా నగరం పరిశుభ్రంగా ఉండేవిధంగా సహకరించాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా నుండి విజయవాడకు యోగాలో పోటీలో పాల్గొనడానికి మన జిల్లా వాళ్లు వెళ్లడం జరిగింది వారు అక్కడ యోగాలో మంచి ప్రావీణ్యం ప్రదర్శించి మెడల్స్ సాధిస్తారని ఆశిస్తున్నాను అని కలెక్టర్ తెలిపారు. ఈ యోగ సమావేశాన్ని ఉద్దేశించి పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని , శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండటానికి , అన్ని సమస్యలను ఎదుర్కొనడానికి యోగ ఉపయోగపడుతుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు కూడా మానసిక సమస్యలు ఉంటాయని వాటిని యోగ ద్వారా నియంత్రించుకోవచ్చు అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట యోగ చేయాలని శాసనసభ్యులు తెలియజేశారు.కొంతమంది ప్రజలు తమ ఇల్లు మాత్రమే పరిశుభ్రంగా ఉంటే చాలు అనుకుంటారని అది సరైనది కాదని వారి ఇంటితోపాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలతో వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని ప్రదేశాలలో అన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకుంటున్నారని కావున ప్రజలు ఈ కార్యక్రమాలలో పాలుపంచుకొని ప్రభుత్వం కు సహకరించాలని కోరారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘు , సెట్కూర్ సి ఈ ఓ వేణుగోపాల్, ఎస్ ఏ పి క్యాంపు డి ఎస్ పి మహబూబ్ బాషా , ఆయుష్ జిల్లా యోగా నోడల్ అధికారి డాక్టర్ అమర్నాథ్ మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి కార్యక్రమానికి పీలేరు నుంచి భారీగా తరలివెళ్లిన మహిళలు



పీలేరు( ప్రజాసీమ)రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం మదనపల్లిలో నిర్వహించిన "శ్రీ శక్తి" కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్లారు. వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలు ప్రత్యేక వాహనాల ద్వారా మదనపల్లికి చేరుకుని కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై నిర్వహించిన ఈ సభలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పీలేరు నియోజకవర్గానికి చెందిన మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్ షమ ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారులకు కలెక్టర్ ఫోన్

కర్నూలు, జూన్ 18: పిజిఆర్ఎస్ కు సంబంధించి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గారి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అర్జీదారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి అర్జీదారులకు కలెక్టర్ ఫోన్ చేసి మాట్లాడారు. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి తుగ్గలి మండలం సి. శ్రీనివాసులు, మంత్రాలయం మండలం విజయలక్ష్మి తో వారి సమస్యల గురించి విచారించి, అనంతరం సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

# ఆరోగ్యం

## ఎండాకాలంలో ఈ 5 తింటే మీ ఆరోగ్యం పదిలం..రుచి,ఆరోగ్యం రెండూ ఒకేసారి



సమ్మర్ లేదా ఎండాకాలంలో ఆరోగ్యంపై మరింత ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఈ సీజన్ లో శరీరం వేడికి గురై అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఫుడ్ పై చాలా ఎక్కువ శ్రద్ధ చూపాలి..ఎందుకంటే ఎండాకాలంలో జీర్ణక్రియ మందకొడిగా ఉంటుంది. ఎండాకాలంలో 5 రకాల ఫుడ్స్ తింటే జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా శరీరం చల్లగా,శక్తివంతంగా ఉంటుంది. ఇవి తినడానికి రుచికరంగా ఉండటవే కాకుండా సులభంగా జీర్ణమవుతాయి.

**ఎండాకాలంలో తినడానికి 5 బెస్ట్ ఫుడ్స్ ఇవే**

పెరుగు అన్నం సాధారణంగా సమ్మర్ మొదలవగానే ఎండవేడి దెబ్బకి చల్లగా ఏదైనా తినాలపిస్తుంది. ఈ సమయంలో చాలామంది పెరుగు అన్నం తింటుంటారు. ఎండాకాలంలో ఆరోగ్యానికి అనేక రకాలుగా పెరుగు అన్నం మేలు చేస్తుంది. పెరుగన్నంలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో ఎండాకాలంలో తరచుగా వచ్చే అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. పెరుగన్నంలో ఉండే కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తినిస్తాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. చర్మాన్ని తేమగా,మృదువుగా ఉంచుతుంది. శరీరంలో కొవ్వును కరిగించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. సమ్మర్ లో శరీరం వేడెక్కకుండా కాపాడుతుంది.

లెమన్ రైస్ నిమ్మకాయ రసంతో చేసే పులిహోర అంటే ఇష్టపడనివాళ్లు ఉండరు. దక్షిణ భారతదేశంలో పొద్దున్నే ఎక్కువమంది తినే ఫుడ్ ఐటమ్స్ లో పులిహోర ఒకటి. ఎండాకాలంలో పులిహోర తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది చాలా సులభంగా జీర్ణమయ్యే ఆహారం. ఎండాకాలంలో శరీరంలో వెంటనే అలసిపోతుంది..పులిహోర శరీరానికి తక్షణశక్తినిస్తుంది. ముఖ్యంగా మధ్యాహ్న భోజనానికి ఇది బెస్ట్ ఆప్షన్. పులిహోర తయారీకోసం కొందరు ఎక్కువనూనె వాడతారు. అయితే వేసవిలో అధిక నూనె తీసుకోవడం వల్ల అజీర్ణం,ఇతర సమస్యలు వస్తాయి కాబట్టి పులిహోరను తక్కువ నూనెతో తీసుకుంటే మంచిది.

వెజ్ పులావ్ ఎండాకాలంలో వెజ్ పులావ్ తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. వెజ్ పులావ్ లో ఎక్కువగా కూరగాయలు,బియ్యం ఉంటాయి. ఇవి తేలికగా జీర్ణమవుతాయి. శరీరానికి కావాల్సిన విటమిన్లు,ఫైబర్,మినరల్స్ లభిస్తాయి. శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. కూరగాయలలో నీటి శాతం ఎక్కువ ఉంటుంది..అలాగే వండేటప్పుడు నీళ్లు ఉపయోగిస్తారు. దీంతో ఇది డీహైడ్రేషన్ నివారించడంలో సహాయపడుతుంది. తక్కువ నూనెతోనే దీనిని తయారుచేసుకోవచ్చు. దీనిని తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది..ఇది ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచడానికి సహాయపడుతుంది.

టమాటో రైస్ టమాటో రైస్ కూడా చాలా తేలికగా జీర్ణమవుతుంది. ఎండాకాలంలో మధ్యాహ్న భోజనంగా టమాటో రైస్ తీసుకోవచ్చు. సాధారణంగా ఎండాకాలంలో కొన్నిసార్లు ఆకలి మందగిస్తుంది కాబట్టి ఇది ఆకలిపి పెంచడానికి సహాయపడుతుంది. టమాటోలలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడుతుంది. టమాటోలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. సమ్మర్ లో రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి విటమిన్ సి చాలా అవసరం. టమాటోల్లో ఉండే లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కిచిడి బియ్యం, పెసర పప్పుతో చేసే కిచిడి సమ్మర్ లో తినడానికి బెస్ట్ ఫుడ్. ఎండాకాలంలో కడుపుకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. డీహైడ్రేషన్ నివారించడానికి సహాయపడుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయస్సుల వారికి ఇది తినడానికి మంచిది. తర్వగా జీర్ణం అయిపోతుంది. కిచిడిలో దోసకాయ,సొరకాయ వంటి నీటిశాతం ఎక్కువ ఉండే కూరగాయలు జోడిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

## మసాలా ఇడ్లీ ఫ్రై..






ఇడ్లీ తినని తెలుగు వారు ఉండరు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తెలుగు ఇళ్లల్లో,హెూటల్స్ లో పొద్దున్నే చేసే బ్రేక్ ఫాస్ట్ లలో ఇడ్లీ ప్రధానమైనది. ఒక రకంగా చెప్పాలంటే దక్షిణ భారతదేశంలో ఉదయాన్నే ఎక్కువమంది తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే. అయితే కొంతమంది ఇడ్లీ అంటేనే మొఖం తిప్పేసుకుంటారు. అలాంటివాళ్లతో ఓసారి మసాలా ఇడ్లీ టేస్ట్ చేయించాల్సిందే. మీ ఇంట్లో ఎప్పుడైనా ఇడ్లీ మిగిలిపోతే దానిని మసాలా ఇడ్లీ ఫ్రైగా ఓ సారి చేసి చూడండి. టేస్ట్ అదిరిపోతుంది. మసాలా ఇడ్లీ తయారుచేయడం కూడా చాలా చాలా ఈజీ. తక్కువ సమయంలో చేసుకోవచ్చు. పిల్లలు కూడా దీనిని చాలా ఇష్టంగా తింటారు. మిగిలిపోయిన ఇడ్లీతో..మసాలా ఇడ్లీ ఫ్రై తయారుచేయడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

మసాలా ఇడ్లీ తయారీకి కావలసిన పదార్థాలు -ఇడ్లీ -ఆయిల్ -ఆవాలు -కరివేపాకు -ఎండుమిర్చి -అల్లంవెల్లుల్లి పేస్ట్ -కారం -ఉప్పు -పసుపు -గరం మసాలా -బిర్యానీ మసాలా -ఉల్లిపాయ తరుగు

మసాలా ఇడ్లీ తయారీ విధానం

-మసాలా ఇడ్లీ తయారుచేయడానికి ముందుగా..3 ఇడ్లీలను ఫ్రిడ్జ్ లో కనీసం అరగంటసేపు పెట్టాలి. -అరగంట తర్వాత ఇడ్లీలను ఫ్రిడ్జ్ లో నుంచి తీసి ఇడ్లీలను ముక్కలుగా కట్ చేయాలి. -ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో ఒక టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. ఆయిల్ వేడెక్కాక అందులో ఇడ్లీ ముక్కలు వేసి బంగారు గోధుమ రంగులోకి వచ్చేదాకా వేయించి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు అదే కడాయిలో కొద్దిగా ఆవాలు,కరివేపాకు,2 ఎండుమిర్చి వేసి అవి వేగాక ఇందులోనే 1 ఉల్లిపాయ తరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, రుచికి సరిపడా ఉప్పు వేసి వేయించాలి, కొద్దిగా వేగాక ఇందులో పసుపు, కారం, కొద్దిగా గరం మసాలా, కొద్దిగా బిర్యానీ మసాలా పౌడర్ వేసి బాగా కలిపాలి. -ఒక నిమిషం తర్వాత అందులో వేయించిన ఇడ్లీ ముక్కలు వేసి కలపాలి. మసాలా అంతా ఇడ్లీ ముక్కలకు పట్టేలా గరిటతో నిదానంగా తిప్పుతూ కలపాలి. అంతే టేస్టీ మసాలా ఇడ్లీ ఫ్రై రెడీ. దీనిని నచ్చిన చట్నీతో నంజుకొని తింటుంటే ఆ మజానే వేరు.

## బోర్ కొట్టిన దోశలకు బదులు..అదిరిపోయే టమాటో దోశ, సింపుల్ గా క్షణాల్లోనే ఇలా చేసుకోండి



రెండు తెలుగు రాష్ట్రాల్లో పొద్దున్నే ఇళ్లల్లో కానీ లేదా హెూటల్స్ లో కాని ప్రధానంగా తయారుచేసే వంటకం ఏదైనా ఉందంటే అది దోశనే. దోశ తినని తెలుగువారుండరు. అయితే రోజూ అవే మసాలా దోశలు,అవే ఎగ్ దోశలు, అవే ఆనియన్ దోశలు తిని తిని బోర్ కొట్టేసిందా? అయితే ఓసారి టమాటో దోశ ట్రై చేసి తీరాల్సిందే. మాటల్లో వర్ణించలేని టేస్ట్ టమాటో దోశ సొంతం. సాధారణంగా కడప సహా రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో దీనిని ఎక్కువగా తయారుచేస్తుంటారు. ఈ టమాటో దోశను చాలా సింపుల్ గా అప్పటికప్పుడు తయారుచేసుకోవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ ఇది నచ్చుతుంది. సింపుల్ గా అప్పటికప్పుడు తయారుచేసుకోగలిగే టమాటో దోశను మీ ఇంట్లో చేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

టమాటో దోశ తయారీకి కావలసిన పదార్థాలు -టమాటో -ఎండుమిర్చి -ఉప్పు -వెల్లుల్లి -మినపగుళ్లు -బియ్యం -నీళ్లు.

టమాటో దోశ తయారీ విధానం -ఒక గిన్నెలో శుభ్రంగా కడిగిన ముప్పావు కప్పు బియ్యం వేసి అందులో నీళ్లు పోసి రెండు గంటల సేపు నానబెట్టాలి. -తర్వాత మరో గిన్నెలో అరకప్పు మినపగుళ్లు వేసి వీటిని కూడా శుభ్రంగా కడిగి నీళ్లు పోసి కనీసం రెండు గంటలు నానబెట్టుకోవాలి.

-రెండు గంటల తర్వాత నానిన బియ్యం,మినపగుళ్లను మిక్సీ గిన్నెలో వేసి ఇందులో 8 ఎండుమిర్చి, 3 పొట్టుతీసిన వెల్లుల్లి రెబ్బలు,4-5 టమాటోల ముక్కలు,రుచికి సరిపడా ఉప్పు వేసి నీళు పోయకుండా పిండిని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. -గ్రైండ్ చేసుకున్న పిండిని ఓ గిన్నెలోకి తీసుకొని ఒక గంటసేపు పక్కనపెట్టుకోండి. -గంట తర్వాత పిండిలో కొద్ది కొద్దిగా నీళ్లు పోసుకుంటూ దోశ పిండిలా కలుపుకోవాలి. -తర్వాత స్టవ్ మీద దోశ పెనం పెట్టి వేడి చెయ్యాలి. పెనం వేడయ్యాక దాని మీద గరిట దోశ పిండిని వేసి స్ప్రెడ్ చేయాలి. -దోశపైన పిండి తడి ఆరిపోయిన తర్వాత దానిమీద కొంచెం నెయ్యి వేసి దోశను బాగా కాల్చుకొని పెనం మీదనుంచి దించేయాలి. అంతే టమాటో దోశ రెడీ. మీకు నచ్చిన చట్నీతో దీన్ని ఆస్వాదిస్తే ఆ మజానే వేరు.

## అమ్మమ్మల నాటి రుచిని గుర్తుచేసే పచ్చి మామిడికాయ రసం..సింపుల్ గా ఎలా చేసుకోవాలంటే..



ప్రస్తుతం మార్కెట్ లోకి పచ్చి మామిడికాయలు వస్తున్నాయి. అయితే ఈ పచ్చి మామిడి కాయలను తినడానికే కాకుండా వీటితో అప్పటికప్పుడు కమ్మనైన రసం కూడా పెట్టుకోవచ్చు. ఎప్పుడూ ఇంట్లో చేసుకునే చింతపండు,టమాటో రసం కాకుండా పచ్చి మామిడికాయతో రసం చేసి చూడండి. దీని టేస్ట్ యమా రుచికరంగా ఉంటుంది. ఈ రుసం రుచితో పాటు ఆరోగ్యానికి కూడా చాలామంచిదని చెబుతుంటారు. దీనిని తయారుచేయడానికి కూడా ఎక్కువ సమయం పట్టదు. పచ్చిమామిడికాయ రసం తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పచ్చిమామిడికాయ రసం తయారీకి కావలసిన పదార్థాలు -పచ్చి మామిడికాయ -మిరియాలు -పచ్చిమిర్చి -ఎండుమిర్చి -ఆయిల్ -మెంతులు -ఆవాలు -జీలకర్ర -శెనగపప్పు

-ఉప్పు -పసుపు -టమాటో -వెల్లుల్లి రెబ్బలు -అల్లం -కొత్తిమీర తరుగు -కరివేపాకు

పచ్చిమామిడికాయ రసం తయారీ విధానం -ముందుగా ఒక పచ్చిమామిడికాయను తీసుకొని దాని చెక్కు తీసి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. -తర్వాత మిక్సీ గిన్నెలో 1 టీస్పూన్ మిరియాలను మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత అందులోనే అర ఇంచు అల్లం, 5 పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు వేసి మరోసారి గ్రైండ్ చేసి ఈ మిశ్రమాన్ని ఓ గిన్నెలోకి తీసి పెట్టుకోండి. తేలికగా క్రష్ చేసినట్లుగా గ్రైండ్ చేసుకుంటే చాలు. -ఇప్పుడు అదే మిక్సీ గిన్నెలో పచ్చి మామాడి ముక్కలు, రుచికి సరిపడా కల్లు ఉప్పు, కొద్దిగా పసుపు,నీళ్లు వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసి పక్కనపెట్టుకోవాలి. -తర్వాత రసం తాళింపు కోసం స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేసుకోండి. ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో కొద్దిగా మెంతులు,ఆవాలు,జీలకర్ర,శెనగపప్పు,ఎండుమిర్చి వేసి దోరగా వేగాక ఇందులోనే కరివేపాకు,గ్రైండ్ చేసిన మిరియాలు వెల్లుల్లి పొడి వేసి కలపండి.


PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# సినిమా న్యూస్



# బ్లాక్ అవుట్‌ఫిట్‌లో స్టైలిష్ కమ్‌బ్యాక్ ఇచ్చిన మోనాల్!

గుజరాతీ భామ మోనాల్ గజ్జర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అల్లరి నరేష్ 'సుడిగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత 'బిగ్‌బాస్ తెలుగు సీజన్ 4'తో తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ భామ సాంప్రదాయ చీరకట్టులో దేవలోక రంభలా కనిపించే మోనాల్, అటు మోడరన్ డ్రెస్సుల్లోనూ తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఆల్-బ్లాక్ మోడరన్ అవుట్‌ఫిట్ పిక్స్, దానికి పెట్టిన ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..



ఆల్-బ్లాక్ డ్రెస్‌లో మోనాల్ మెరుపులు: తాజా ఫొటోషూట్‌లో మోనాల్ గజ్జర్ స్టైలిష్ అండ్ మోడరన్ ఆల్-బ్లాక్ కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయింది. డీప్ ప్లంగింగ్ వీ-నెక్లైన్, నడుము భాగంలో కటౌట్ డిజైన్, కింద ఫ్లేర్డ్ రఫుల్డ్ పెప్లమ్ హెమ్‌తో ఉన్న స్లీవ్‌లెస్ టాప్ ఆమెకు పర్ఫెక్ట్ లుక్ ఇచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా హై-వైస్టెడ్, ఫ్లోవీ వైడ్-లెగ్ బ్లాక్ ట్రౌజర్స్ ధరించి తన టాప్ స్టైలింగ్‌ను మరింత బ్యాలెన్స్ చేసింది. ఈ మోడరన్ దుస్తుల్లో మోనాల్ గ్లామర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉ ందంటున్నారు ఫ్యాన్స్. ఈ స్టైలిష్ అవుట్‌ఫిట్‌కు తగ్గట్టుగా మోనాల్ సింపుల్, మినిమల్ యాక్సెసరీస్‌తో మెరిసింది. ఇక చేతికి ఒక మెటాలిక్ వాచ్, స్టైలిష్ బ్రాస్లెట్ మరియు వేలికి ఒక పెద్ద కాక్టెయిల్ రింగ్ పెట్టుకుని తన లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చింది. ఇక ఎప్పటిలాగానే తన సహజమైన చిరునవ్వు, ఆకర్షణీయమైన కళ్ళు మరియు అదిరిపోయే పోజులతో కెమెరాకు చిక్కి ఫ్యాన్స్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఈ అదిరిపోయే ఫొటోలతో పాటు మోనాల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. "గ్లో-అప్ అంటే అందంగా మారడం నా గోల్ కాదు.. కమ్‌బ్యాక్ ఇవ్వడమే నా అసలు లక్ష్యం" అంటూ ఒక పవర్‌ఫుల్ లైన్ రాసుకొచ్చింది. ఈ క్యాప్షన్ చూసిన నెటిజన్లు, మోనాల్ సరికొత్త ప్రాజెక్ట్‌లతో ఇండస్ట్రీలోకి గట్టి కమ్‌బ్యాక్ ఇవ్వడానికి రెడీ అయిందని కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగానే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మోనాల్, ఈ బ్లాక్ డ్రెస్ ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌కు ఒక్కసారిగా హీట్ పెంచేసింది. "బ్లాక్ కలర్ డ్రెస్‌లో మోనాల్ సూపర్బ్, అదరగొట్టేసావ్" అంటూ ఫ్యాన్స్ లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లో-అప్‌తో, హాట్ కమ్‌బ్యాక్ క్యాప్షన్‌తో హల్‌చల్ చేస్తున్న ఈ గుజరాతీ బ్యూటీ రాబోయే రోజుల్లో తెలుగు స్క్రీన్‌పై ఎలాంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌తో సందడి చేయబోతుందో చూడాలి.

# భర్త మాటకు ఎంత విలువ ఇవ్వాలి? సామ్ ఆసక్తికర వ్యాఖ్యలు!




సమంత రూత్ ప్రభు.. కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి పరిచయం అవసరం లేదు. దక్షిణాది స్టార్ హీరోయిన్లలో ఒకరిగా దశాబ్దంన్నర కాలంగా ఎదురే లేకుండా హవా సాగిస్తున్న నటి. దర్శకనిర్మాత రాజ్ నిడిమోరును వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని మరింత వైబ్రేంట్ గా తీర్చిదిద్దుకుంటున్న తీరు స్ఫూర్తిని నింపుతోంది. ఈ జంట మధ్య అన్యోన్యత గురించి ఇటీవల చర్చ సాగుతోంది. సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ద్వారా ఒకరిపై ఒకరు తమకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ అభిమానులను అలరిస్తూనే ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో సమంత తన భర్త రాజ్ నిడిమోరు గురించి... తన జీవితంలో ఆయన చూపిస్తున్న ప్రభావం గురించి పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసారు. సోషల్ మీడియాలో ఒక ఫోటోను పోస్ట్ చేయడం వంటి చిన్న చిన్న విషయాల్లో కూడా తన భర్త నిర్ణయం ఎంత ముఖ్యమో సామ్ వివరించారు. ఇంట్లోనే ఒక అద్భుతమైన కథకుడు లేదా స్టోరీ టెల్లర్ భర్తగా ఉండటం వృత్తిపరంగా ఎంతవరకు సహాయపడుతుందనే ప్రశ్నకు సమంత చాలా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. తన వ్యక్తిగత జీవితానికి, వృత్తిపరమైన జీవితానికి మధ్య ఒక స్పష్టమైన సరిహద్దును గీశారు. --నా వ్యక్తిగత జీవితం వేరు, నా వృత్తిపరమైన జీవితం వేరు-- అని సామ్ పేర్కొన్నారు. అయితే అదే సమయంలో తమ జీవితంలో తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం కూడా ఇద్దరి ఉమ్మడి నిర్ణయమేనని సమంత స్పష్టం చేశారు. తమ మధ్య ఉన్న బంధం.. ఒకరినొకరు గౌరవించుకునే విధానం ఎంత బలంగా ఉందో తన మాటలను బట్టి అర్థమవుతోంది. తాజా ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ... తమ ఉమ్మడి నిర్ణయాల పరిధి ఎంతవరకు ఉంటుందో మరింత స్పష్టతనిచ్చారు. --నేను 99 శాతం నా భర్త మాటనే వింటాను-- అని ఆమె సగర్వంగా ప్రకటించారు. చివరకు ఇన్‌స్టాలో ఒక సాధారణ పోస్ట్ పెట్టాలన్నా కూడా మొదట తన భర్తతోనే చర్చిస్తానని, ఆయన అభిప్రాయాన్ని (బౌన్స్ ఆఫ్) తీసుకుంటానని చెప్పారు. అంతలా రాజ్ నిడిమోరు తన జీవితంలోని ప్రతి అడుగులోనూ, చిన్న చిన్న విషయాలలోనూ భాగస్వామిగా ఉన్నారని సమంత సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఇంటర్వ్యూలో కేవలం తన వ్యక్తిగత విషయాలకే పరిమితం కాకుండా... సమాజంలో మహిళలపై ఉన్న కొన్ని రుగ్మతల గురించి కూడా సమంత గళమెత్తారు.

# కీర్తి - కృతి.. కొత్త చర్చేంటి?



టాలీవుడ్ లో హీరోయిన్ల కెరీర్ లో గ్లామర్, యాక్టింగ్ రెండింటికీ ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉంటుంది. కొందరు యాక్టింగ్ తో గుర్తింపు తెచ్చుకుంటే, మరికొందరు గ్లామర్ తో ఆకట్టుకుంటారు. అయితే జెనరేషన్ కు తగ్గట్లు చాలా మంది హీరోయిన్లు తమ ఇమేజ్ ను మార్చుకుంటూ ముందుకు సాగుతుంటారు. ప్రస్తుతం అలాంటి చర్చే హీరోయిన్లు కీర్తి సురేష్, కృతి శెట్టి చుట్టూ జరుగుతోంది. కీర్తి, కృతి ఇద్దరూ తమ కెరీర్ స్టార్టింగ్ లో ఎక్కువగా గ్లామర్ కు దూరంగానే కనిపించారు. రోల్ కు ఇంపార్టెన్స్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కీర్తి సురేష్ అయితే యాక్టింగ్ కు ప్రాధాన్యం ఉన్న రోల్స్ తో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు సంపాదించారు. మరోవైపు కృతి శెట్టి కూడా తొలి సినిమాలతోనే వరుస విజయాలు అందుకుని సెన్సేషన్ గా మారారు. ఆ తర్వాత మెల్లగాపరిస్థితులు మారాయి. కొత్త హీరోయిన్లతో పోటీ పెరగడం, అవకాశాల కోసం మారుతున్న ట్రెండ్ లకు తగ్గట్టు ముందుకు వెళ్లాల్సిన అవసరం రావడంతో ఇద్దరి కెరీర్స్ లోనూ మార్పులు కనిపించాయి. ముఖ్యంగా కీర్తి సురేష్ ఇటీవల గ్లామరస్ లుక్స్ తో సోషల్ మీడియాలో, సినీ ఈవెంట్స్ లో ఎక్కువగా కనిపిస్తున్నారు. బాలీవుడ్ లో అడుగుపెట్టిన తర్వాత ఆమె స్టైల్ లో వచ్చిన ఛేంజ్ గురించి అభిమానులు కూడా చర్చించుకున్నారు. కృతి శెట్టి విషయంలోనూ ఇలాంటి పరిణామాలే కనిపించాయి. స్టార్టింగ్ లో ఇన్నోసెంట్ రోల్స్, ట్రెడిషనల్ లుక్స్ తో కనిపించిన ఆమె, తర్వాత గ్లామర్ కు కూడా ప్రాధాన్యం ఇచ్చే పాత్రలు ఎంచుకోవడం స్టార్ట్ చేశారు. దీంతో ఇద్దరూ కొత్త ఇమేజ్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇలాంటి సమయంలో దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న కొత్త సినిమాలో వారిద్దరూ కలిసి నటించడం ఆసక్తికరంగా మారింది. తాజాగా ప్రారంభమైన ఆ ప్రాజెక్టుపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. అనిల్ రావిపూడి సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ తోపాటు హీరోయిన్ల పాత్రలకు కూడా ప్రత్యేక గుర్తింపు ఉండటం తెలిసిందే. గతంలో ఆయన తెరకెక్కించిన ఎఫ్2 సినిమాలో తమన్నా, మెహ్రీన్ పాత్రలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ సినిమాలో గ్లామర్ తో పాటు ఎంటర్టైన్మెంట్ కు కూడా ఇంపార్టెన్స్ ఇచ్చారు. కీర్తి, కృతి రోల్స్ కూడా అదే మోడల్ లో ఉంటాయా అనే చర్చ సోషల్ మీడియాలో ఇప్పుడు జరుగుతోంది.

# 17 ఏళ్ల తర్వాత జయప్రద కంబ్యాక్!

చలనచిత్ర పరిశ్రమలో తనదైన నటన.. అసమాన సౌందర్యంతో దశాబ్దాల పాటు ప్రేక్షకులను అలరించిన సీనియర్ నటి జయప్రద. తెలుగు, హిందీ చిత్రాలలో అగ్ర కథానాయికగా వెలిగిన జయప్రద తమిళం, కన్నడ, మలయాళం , బెంగాలీ భాషల్లోనూ నటించి పాన్-ఇండియా స్టార్‌గా ఓ వెలుగు వెలిగారు. రాజకీయాల్లో సైతం ఠతనదైన ముద్ర వేసారు. రాజకీయాలు- సినిమాలు రెండింటిని ఎంతో తెలివిగా బ్యాలెన్స్ చేసిన సీనియర్ గా జయప్రదకు మంచిపేరుంది. ప్రస్తుతం సినిమాల్లో కొనసాగుతున్నారు. ఏ భాషలో అవకాశం వస్తే అక్కడ నటిస్తున్నారు. మంచి అవకాశాలు వస్తే బుల్లి తెరను సైతం కాదనుకుండా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా 17 ఏళ్ల తర్వాత బెంగాలీ ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఓ సరికొత్త బెంగాలీ చిత్రంలో కీలక పాత్ర పోషించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.



ఈ ప్రాజెక్ట్ ద్వారా జయప్రద కోల్‌కతా చిత్ర పరిశ్రమలో మరోసారి నటనను ప్రదర్శించనున్నారు. కంటెంట్ ఆధారిత చిత్రాలకు - బలమైన కథాంశాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే బెంగాలీ సినిమాలో జయప్రద పాత్ర ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నదని .. నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర కావడంతోనే అంగీకరించినట్లు తెలుస్తోంది. జయప్రదకు బెంగాలీ చిత్ర పరిశ్రమతో ఎంతో కాలం నాటి అనుబంధం ఉంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma